keratam.in
www.digital.keratam.in

# కెరటం

బుధవారం, 23 నవంబర్ 2022 పేజీలు 08

## నేను మాటల మనిషిని కాదు..

- పనులలో అలసత్వం, నాణ్యత పాటించకుంటే చర్యలు తీసుకుంటా
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- సుమారు 50 లక్షల రూపాయలతో నిర్మాణం
- అండర్ బ్రిడ్జ్ వరద నీటి తరలింపు కాలువ పనుల పరిశీలన
- కాల్వ పనులను, నాణ్యతను స్వయంగా తనిఖీ
- కాంట్రాక్టర్, అధికారులకు హెచ్చరిక చేసిన ఎమ్మెల్యే వనమా

2

## ఎఫ్ఆర్‌వో కుటుంబానికి

# రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా

- కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం
- నిబంధనల ప్రకారం ఆయన కుటుంబానికి పూర్తి వేతనం
- ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశాలు జారీ
- ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రావు మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి
- దోషులకు కఠినంగా శిక్షలు పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశం



**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

చంద్రుగొండ మండలంలో పోడు వివాదంలో గుత్తి కోయల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం, నిబంధనల ప్రకారం ఆయన కుటుంబానికి పూర్తి వేతనం అందజేయనున్నట్టు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశాలు జారీ చేశారు. భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో, గుత్తికోయల దాడిలో ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రావు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి సిఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దోషులకు కఠినంగా శిక్షలు పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిజిపి మహేందర్ రెడ్డిని సిఎం ఆదేశించారు. మరణించిన ఎఫ్ఆర్‌వో కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియాను సిఎం ప్రకటించారు. దాడిలో మరణించిన శ్రీనివాసరావు డ్యూటీలో వుంటే ఏవిధంగానైతే నిబంధనల ప్రకారం జీతభత్యాలు అందుతాయో అవే నిబంధనల ప్రకారం ఆయన కుటుంబానికి పూర్తి వేతనాన్ని అందించాలని, రిటైర్‌మెంట్ వయస్సు వరకు వారి కుటుంబ సభ్యులకు ఈ వేతనం అందచేసేలా చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. కారుణ్య నియామకం కింద కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిఎం ఆదేశించారు. ఎఫ్ ఆర్ వో పార్థివ దేహానికి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వ హించాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సిఎస్ సోమేశ్ కుమార్ ను సిఎం ఆదేశించారు. అటవీశాఖ మంత్రి అల్లోల్ల ఇంద్ర కరణ్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లు ఎఫ్ ఆర్ వో అంత్యక్రియల్లో పాల్గొని సంబంధిత ఏర్పాట్లు దగ్గరుండి చూసుకోవాలని సిఎం కెసిఆర్ ఆదేశిం చారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల పై దాడులను ఏమాత్రం సహించబోమని సిఎం స్పష్టం చేశారు. దోషులను కఠినంగా శిక్షిస్తామ న్నారు. ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వం అండగా వుంటుందని ఎలాంటి జంకు లేకుండా తమ విధిని నిర్వర్తించాలని సిఎం కెసిఆర్ భరోసా ఇచ్చారు.

## ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు మృతి బాధాకరం

- భవిష్యత్తులో ఇటువంటి సంఘటన జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి
- సమస్య ఉన్న ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలి
- టిజిఓ జిల్లా అధ్యక్షులు సంగం వెంకటపుల్లయ్య తీవ్ర దిగ్భ్రాంతి
- దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్

**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**



చంద్రుగొండ మండలంలో పోడు వివాదంలో గుత్తి కోయల దాడిలో తీవ్రంగా గాయపడిన ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు ఖమ్మం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల టిజిఓ జిల్లా అధ్యక్షులు సంగం వెంకటపుల్లయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ఆదేశాల మేరకే ప్రభుత్వ సిబ్బంది విధులు నిర్వహణ జరుగుతుందని, అడవుల సంరక్షణలో తను ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటన జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మరణించిన రేంజర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సమస్య ఉన్న ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని.. అది ప్రభుత్వ బాధ్యత అని.. అదే విధంగా.. విధి నిర్వహణలో ఉన్న ఫారెస్ట్ ఆఫీసర్‌ను.. దుర్మార్గులు.. అత్యంత కిరాతకంగా వేట కొడవళ్ళు తదితర మరణాయుధాలతో దాడి చేసిన వారిని.. వెంటనే అరెస్టు చేసి.. కఠినంగా శిక్షించాలని టిజిఓ జిల్లా అధ్యక్షులు సంగం వెంకటపుల్లయ్య డిమాండ్ చేశారు.

## రేంజర్ శ్రీనివాసరావు హత్య సరైందికాదు

- సమన్వయంతో పోడు సమస్యను పరిష్కరించుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా

**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**



చంద్రుగొండ మండలం, బెండాలపాడు శివారు, ఎర్రబోరు గ్రామ పరిధిలో జరిగిన పోడు వివాదంలో అటవీశాఖ అధికారి సి.హెచ్. శ్రీనివాసరావు మృతి చెందడం తీవ్ర ద్రిగ్భంతికి గురిగురిచేసిందాని, అయన మృతి పట్ల సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి తరుపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా తెలిపారు. పోడు సమస్య ఎంత ఉన్నప్పటికీ హత్యలకు పూనుకోవడం సరికాదని, పరస్పర దాడులు, హత్యలు పోడు సమస్యకు పరిస్కారం చూపవని సాబీర్ పేర్కొన్నారు. ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా పోడు రైతులు, ఫారెస్ట్ అధికారులు సమన్వయము పాటించాలని సూచించారు.

## సింగరేణి అధికార సంఘం బ్రాంచ్

# ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

సింగరేణి అధికారుల సంఘం బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం, సింగరేణి అధికార సంఘం అధ్యక్షులు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ ఆఫీసర్స్ క్లబ్ నందు నిర్వహించారు. ఈ సందర్భముగా జక్కం రమేష్ మాట్లాడుతూ, సింగరేణిని రక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత విషయాల్లో ముందుకు తీసుకు వెళుతూ అత్యధిక లాభాల బాటలో నడిపిస్తున్న డైరెక్టర్లు, ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీధర్‌ని అభినందించినారు. ఈ సమావేశంలో సింగరేణిలోని అన్నీ ఏరియాల నుంచి అధికారుల సంఘం ప్రతినిధులు హాజరైనారు. ఈ సమావేశంలో అధికారుల పదోన్నతులు, చార్జ్ షీట్‌లు వాటి ఎంక్వయిరీలో జరిగే జాప్యం వల్ల అధికారులకు జరుగుతున్న నష్టం గురించి చర్చించారు. ముఖ్యంగా పదోన్నతుల విషయంలో అన్నీ విభాగాల



అధికారులకు పారదర్శకమైన సమానత్వంలో కూడిన ప్రమోషన్ పాలసీ ఉండాలని, సింగరేణి అధికార సంఘం అధ్యక్షులు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేశ్‌ని, జనరల్ సెక్రెటరీ ఎన్.వి. రాజశేఖర్‌ని ఏరియా ప్రతినిధులు కోరడం జరిగినది. ఇప్పుడు ఉన్న సంఘం ప్రతినిధుల సహాయంతో అధికారులకు పదోన్నతులు వెంటనే ఇచ్చే విధంగా, జూనియర్ అధికారులకు రావాల్సిన గ్రేడ్‌లు ఇచ్చే విధంగా సంభధిత డైరెక్టర్స్, సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీధర్‌ని కలిసి విన్నవించు కోవాలని తీర్మానించినారు. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో రక్షణ తో కూడిన 70 మిలియన్ల బొగ్గు ఉత్పత్తి సాధించడానికి అధికారులందరూ సమిష్టిగా శ్రమించాలని అధ్యక్షులు అధికారులందరిని కోరారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా అధికార సంఘం అధ్యక్షులు పాలడుగు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ బుడగం రామకృష్ణ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్స్ వి.వి. మధుకర్, సలీం మరియు హరినాథ్, కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రెటరీ వీరన్న, ట్రెసరర్ ప్రదీప్, ఇతర ఏరియా అధికార సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- పార్టీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి సభ్యులు పొట్ల నాగేశ్వరరావు
- దంతెలబోరులో పోట్ల సుడిగాలి పర్యటన
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పరిచయం చేసుకున్న పోట్ల

3

# నేను మాటల మనిషిని కాదు..

- పనులలో అలసత్వం, నాణ్యత పాటించకుంటే చర్యలు తీసుకుంటా
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- సుమారు 50 లక్షల రూపాయలతో నిర్మాణం
- అండర్ బ్రిడ్జ్ వరద నీటి తరలింపు కాలువ పనుల పరిశీలన
- కాల్వ పనులను, నాణ్యతను స్వయంగా తనిఖీ
- కాంట్రాక్టర్, అధికారులకు హెచ్చరిక చేసిన ఎమ్మెల్యే వనమా



**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

తాను మాటల మనిషిని కాదని, చేతల మనిషినని, పనులలో అలసత్వం, నాణ్యత పాటించకుంటే చర్యలు తీసుకుంటానని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డ్‌లో సుమారు 50 లక్షల రూపాయలతో అండర్ బ్రిడ్జి వరద నీటి తరలింపు కాలువ నిర్మాణ పనులను మంగళవారం కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పరిశీలించి, నాణ్యతను చెక్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ నిర్మాణంలో నాణ్యత పాటించకుంటే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటానని, త్వరగా కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్



పర్సన్ కాపు సీతా లక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, 35వ వార్డు కౌన్సిలర్లు రుక్మేంధర్ బండారి, మున్సిపల్ కమిషనర్ నవీన్, మున్సిపల్ ఏఈలు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్కా రాంబాబు, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, కోలాపురి ధర్మరాజు, విజయ్, పరమేష్ యాదవ్, బండి నరసింహా, వేముల ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, టిఆర్ఎస్ నాయకులు ఎం.ఏ రజాక్, యూసుఫ్, క్లాసిక్ రమణ, 22వ వార్డు యాకూబ్, తాండ్ర శీను, బోడ గణేష్, కూసపాటి శీను, అశోక్, బొంకూరు పరమేష్, గుండా రమేష్, మున్నా, ఈశ్వర్, గాయత్రి, సృజన, కర్రీ అపర్ణ, శేషాద్రి వినోద్, రజినీకాంత్, పవన్, స్థానిక టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.








## రిక్రూట్మెంట్ సెల్‌లో రోస్టర్ రిజిస్టర్ తనిఖీ

**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో మంగళవారం రిక్రూట్మెంట్ సెల్ నందు ఎక్సిక్యూటివ్, నాన్ ఎక్సిక్యూటివ్ ఉద్యోగుల ఖాళీలకు సంబంధించిన రిపోర్టును, అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను సింగరేణి ఎస్సి, ఎస్టి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘ లైజన్ ఆఫీసర్లు, 9 మందితో కూడిన బృందం రోస్టర్ తనిఖీ నిర్వహించారు. ఎస్సి ఉద్యోగుల / అధికారుల పదోన్నతులకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను సింగరేణి ప్రధాన కార్యలయంలో తనిఖీ చేశారు. డిజిఎం (పర్సనల్) ధన్‌పాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి ఎస్సి, ఎస్టి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘ లైజన్ ఆఫీసర్లు, 9 మంది సభ్యుల బృందం రోస్టర్ తనిఖీ పై సంతృప్తి వ్యక్తం చేశారని తెలియజేసారు. ఈ తనిఖీలో సింగరేణి అధికారులు డిజిఎం పర్సనల్ ఆర్సి సెల్ ధన్‌పాల్ శ్రీనివాస్, ఎస్సి, ఎస్టి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, ఎస్సి లైజన్ ఆఫీసర్లు మాల కొండయ్య, కలవల చంద్రశేఖర్ రావు, కనుకుల తిరుపతి, ఎంవి రావు, యాట ఓదెలు, ఇరుగురాళ్ల శ్రీనివాస్, ఆరేపల్లి రాంచందర్, గంగరాపు లింగమూర్తి, ఉట్ల గణేష్, మోరె రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలోని సింగరేణి ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య శిబిరాలను నిర్వహిస్తుంది. “మాత రిసర్చ్ ఇన్స్టిట్యూట్ ఒఫ్ ఆయుర్వేద”, హైదరాబాద్ వారి సౌజన్యంతో కార్పొరేట్ ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిభిరాన్ని ఈ రోజు తేదీ. 22-11-2022న మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొత్తగూడెం సిఈఆర్ క్లబ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ రోజు నిర్వహించిన వైద్య శిబిరంలో దాదాపు 30 మంది కార్మికులు మరియు పరిసర ప్రాంత ప్రజలు డాక్టర్ విశ్వనాథ మహర్షి గారిని కలిసి వైద్య సలహాలు తీసుకున్నారు. డాక్టర్ గారు వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద మందులను తగు మూల్యంతో ఇవ్వడం జరిగింది. డెంగ్యూ, వైరల్ ఫీవర్, కీళ్ల నొప్పులు, బిపి, మధుమేహం, చర్మవ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, మరియు దీర్ఘకాలిక వ్యాధులన్నిటి నుండి ఎలా కాపాడుకోవాలో మరియు పాటించవలసిన పద్ధతులు, సూచనలు, సలహాలు ఇచ్చారు.



# సమ్మె ఒప్పందంలో రెండో ఉత్తర్వులు జారీ

- కన్వేయన్స్ డ్రైవర్లను స్కిల్డ్ కార్మికుల వేతనాలు చెల్లింపుకు అంగీకారం
- చర్చల్లో లేని సంఘాలు తమ గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటు
- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ



**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం జరిగిన నిరవధిక సమ్మె సందర్భంగా కేంద్ర కార్మిక శాఖ అధికారుల సమక్షంలో సింగరేణి యాజమాన్యంతో కార్మిక సంఘాలు కుదుర్చుకున్న ఒప్పందాల్లో రెండో ఉత్తర్వులను యాజమాన్యం జారీ చేసిందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటి ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ తెలిపారు. యాజమాన్యం జారీ చేసి ఉత్తర్వులను అధికారుల నుంచి స్వీకరించిన అనంతరం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట సర్క్యులర్‌ను మంగళవారం ప్రదర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. సంస్థలో ప్రైవేటు కన్వేయన్స్ డ్రైవర్లకు అన్ స్కిల్డ్ వేతనం చెల్లిస్తుండగా స్కిల్డ్ వర్కర్ వేతనాలు చెల్లించాలని సమ్మె డిమాండ్లు పేర్కొన్నామని, ఈ డిమాండపై చర్చిల సందర్భంగా యాజమాన్యం అంగీకరించిందన్నారు. అంగీకరించిన ఈ డిమాండ్ను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కన్వేయన్స్ డ్రైవర్లకు స్కిల్డ్ వర్కర్స్ వేతనం చెల్లించడమే కాకుండా దూర ప్రాంతాలకు వెల్లితే రూ.300లు చెల్లించే విధంగా యాజమాన్యం అంగీకరించి ఉత్తర్వులు జారీ చేసిందనానరు. కరోణాతో మృతిచెందిన కార్మికుల కుటుంబానికి రూ.15లక్షలు చెల్లించాలని సమ్మె డిమాండ్లో పేర్కొన్నామని, ఈ ఒప్పందాన్ని అమలు చేస్తూ యాజమాన్యం ఇప్పటికే జారీ చేసి అమలు చేస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం సింగరేణి వ్యాపితంగా కరోణాతో మృతిచెందిన 12మంది కార్మికుల కుటుంబాలకు లబ్దిచేకూరుతుందన్నారు. మరికొంత మంది మృతులు ఉన్నప్పటికి కరోణా దృవపత్రం లేదనే కారణంతో యాజమాన్యం పరిహారం చెల్లింపుకు నిరాకరిస్తుందని, దీనిపై యాజమాన్యంపై వత్తిడి తెచ్చి ధిస్తామన్నారు. చర్చల్లోగాని, ఒప్పంద సమయంలోగాని లేని కొన్ని క్రాప్ట సంఘాలు తామే సాధించినట్టు చెప్పుకొని సంబరాలు జరుపుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్మికులు వాస్తవాలను గమనించి క్రాప్ట సంఘాల కుయుక్తులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఉత్తర్వులు సీకరించిన వారిలో ఐఎన్టియుసి జిల్లా నాయకులు కాలం నాగభూషణం, సిఐటియు జిల్లా నాయకులు ఐలయ్య, బిఎంఎస్ జిల్లా నాయకులు ఐ.నాగేశ్వర్రావు తదితరులు ఉన్నారు.

# ప్రజలకు న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- పార్టీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి సభ్యులు పొట్ల నాగేశ్వరరావు
- దంతెలబోరులో పోట్ల సుడిగాలి పర్యటన
- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పరిచయం చేసుకున్న పోట్ల



**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

ప్రజలకు న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, పార్టీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి సభ్యులు పొట్ల నాగేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం దంతెలబోరు (గొల్లగూడెం) గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి సభ్యులు పొట్ల నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలను కలుసుకోని స్థానిక రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పరిచయం చేసుకున్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఎస్సీ సెల్ కన్వీనర్ జె.బి.శౌరి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు, ముస్లిం మైనారిటీ సెల్ నాయకులు గౌస్, కోటేశ్వరరావు, అల్లాడి



నరసింహ రావు, పూరేటి నరేష్, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా శ్రీనివాస్, రిటైర్డ్ విఆర్వో జలసూత్రం భాస్కర్ రావు, ఉప సర్పంచ్ సిరిపురపు రామ చందర్ రావు, పెద్దబ్బాయి, యల్లంకి బుజ్జయ్య, కొడాలి సురేష్, భూక్యా రాము నాయక్, భూక్యా మంగీలాల్ నాయక్, కాసర్ల మల్లయ్య, పొలబోయిన వెంకటేశ్వరరావు, బొదె చిన్న రెడ్డి, గొసుల సతీష్, గొసుల రాము, లక్ష్మణ, వెంకన్న, వంటసాల రాజు, అయినంపూడి కోటేశ్వరరావు, గంగుల ఫకీర్ రెడ్డి (బాబు), అంచె నాగయ్య, పొదిల నారాయణ, పొదిల కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.






## చంద్రుకుంటలో పోడు భూముల గ్రామ సభ

**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండలంలోని పెనగడప గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రుకుంట గ్రామం నందు పోడు భూముల సర్వే అనంతరం మంగళవారం గ్రామ సభ నిర్వహించడమైనది. ఇట్టి గ్రామ సభకు ఈ గ్రామం నందు దరఖాస్తు చేసుకున్న 92 క్లైమ్ దారులపై సర్పంచ్ మలోత్ కళావతి వారి అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేయడమైనది. ఇట్టి గ్రామసభ నందు మండల తహశీల్దార్ వనం. కృష్ణ ప్రసాద్, మండల పంచాయతీ అధికారి గుంటీ.సత్యనారాయణ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిణి శభానా బేగం, ఫారెస్ట్ బీట్ అధికారులు జ్యోతి, కల్యాణి, సాగర్, ఆర్ఐ, ఎఫ్ఆర్సీ కమిటీ ఛైర్మన్ నాగేంద్ర బాబు, పంచాయతీ కార్యదర్శులు హనుమంతు, రఘు, గ్రామస్థులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే వనమాను ఆశీర్వదించిన ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానంద స్వామి

**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

కార్తీక మాసం సందర్భంగా పాత పాల్వంచ చింతల చెర్వు కట్ట వద్ద గల శ్రీ ఆత్మ లింగేశ్వరాలయంలో సోమవారం రాత్రి లక్ష దీపోత్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పీఠం వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానంద స్వామి పాల్గొని ప్రవచనాలు చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిపూర్ణానంద స్వామి ఎం. ఎల్. ఏ. వనమా ను ఆశీర్వదించారు. దేవాలయం ధర్మకర్త మచ్చా శ్రీనివాసరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనంతరం కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దీపం జ్యోతి స్వరూప మైనదని, చీకటిని పాలద్రోలు వెలుతురును ప్రసాదిస్తుందని అన్నారు. ప్రజల గృహాల్లో నిత్యం దీపాలు వెలుగుతుండాలని, అప్పుడే అందరూ ఐశ్వర్యవంతులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సద్గురు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ జి.వీరభద్రం, ఆర్కే 9 న్యూస్ కె.వి.రంగా కిరణ్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మంతపురి రాజుగౌడ్, మహిపతి రామలింగం, కిలారు నాగేశ్వరరావు, టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, బ్రహ్మకుమారీస్, తదితరులు పాల్గొన్నారు.



# కష్టాలే కరిగేలా..

## విద్యుత్ కాంతులు వెలిగేలా..



- అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ
- కొత్త గంగారం, తిమ్మాపురం గ్రామాల్లో విద్యుత్ వెలుగులు
- సీఎం కేసీఆర్‌తో మాట్లాడి సమస్యకు సత్వర పరిష్కారం
- అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఎమ్మెల్యే మెచ్చా
- గిరిజనులకు అండగా నిలిచే ఏకైక నాయకుడంటూ కితాబు
- సర్వత్రా హర్షం వ్యక్తం చేసిన ఇరు గ్రామాల గిరిపుత్రులు



**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

గిరిపుత్రుల కష్టాలే కరిగేలా... విద్యుత్ కాంతులు వెలిగేలా.. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చొరవ తీసుకున్నారు. అశ్వారావుపేట(నియోజకవర్గం), ఉట్లపల్లి, వేదాంతపురం పంచాయతీలకు సంబంధించిన కొత్త గంగారం, తిమ్మాపురం గ్రామాలలో దశాబ్దాలుగా విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు చీకటిలోనే గడుపుతున్నారు. ఈ విషయం పై ప్రత్యేక దృష్టి పెట్టిన అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించి ఇరు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఇరు గ్రామాల్లో విద్యుత్ లైన్‌లను మంగళవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఇరు గ్రామాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకి పూలు విరజల్లుతూ స్వాగతం పలికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. తిమ్మాపురం గ్రామస్థులు మరుగుదొడ్లు కావాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారు అలాగే త్వరలో ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని, తన గిరిజన ప్రజలు ఎప్పుడు సంతోషంగా ఉండటమే తనకు కావాలని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో మనకు విద్యుత్ ఏర్పాటు చేయడం జరిగిందనీ, ముఖ్యమంత్రి కెసిఆర్‌కి మన గిరిజనుల పై ఎనలేని ప్రేమ ఉందని, తానుఅడగగానే వెంటనే స్పందించి విద్యుత్ ఏర్పాటు చేపించారని, త్వరగా మీటర్‌లకు అప్లై చేసుకోవాలని, కుల ధృవీకరణ పత్రం తప్పని సరిగా సమర్పించాలని, తద్వారా ప్రభుత్వ తరుపున సబ్సిడీ వస్తుందని తెలియజేశారు. అలాగే అభివృద్ధికి మొదటి అడుగు పడిందని, ఇక గ్రామానికి ప్రతి ఒకటి ఏర్పాటు చేస్తానని, ప్రతి ఇంటికి త్వరలో మంచి నీటి వసతి కూడా కల్పిస్తానని తెలిపారు. అలాగే ఉట్లపల్లో పంచాయతీ లో నీ వగొడ్డుగూడెం గ్రామంలో కూడా విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతుండటంతో అక్కడ కూడా ఏర్పాటు చేపిస్తానాని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, జెడ్పీటీసీ వరలక్ష్మి, జూపల్లి రమేష్, వైస్ ఎంపీపీ ఫణీంద్ర, మోహన్ రెడ్డి, సర్పంచ్‌లు నారం రాజశేకర్, సాధు జ్యోత్స్న బాయ్, ప్రసాద్, ఉప సర్పంచ్ హైమ వతి, కాలహస్తి, జుజ్జురి వెంకన్న బాబు, బిర్రం వెంకటేశ్వరరావు, తుంపటి రమేష్, వార్డ్ మెంబర్ నారం వెంకటేశ్వరరావు, అల్ల రాంబాబు, నున్న కృష్ణ రావు, రావమ్మ,దాడి రాము,గడ్డం జగదీష్, గోపమ్మ, కొండపర్తి భీమ చరి,పుష్ప వతి,గడ్డం సత్యవతి, బాజరయ్యా, కో ఆప్షన్ సభ్యులు సంగీత విర రాజు, గడ్డం వెంకటేశ్వరరావు, నారం సూరి బాబు, శ్రీను, జ్యోషు, ప్రభాకర్, బయ్య నాగు, చింతల శ్రీనివాస్ రావు, నరం ముట్టేష్, మేడిది వినయ్, సీతయ్య, పుసి నాగరాజు, దాడి రామకృష్ణ, గడ్డం మంగ రాజు, కొన దుర్గ ప్రసాద్, సంపూర్ణ, కలపాల శ్రీను, చిప్పనపల్లి శ్రీను, గడ్డం రామకృష్ణ, ముత్తయ్య, నర్సయ్య, తోట వెంకట స్వామి, పూసి మునేశ్వరరావు, గడ్డం నాగేంద్ర బాబు, నాగరాజు, కృష్ణం రాజు, నడిది రాము, గణప వెంకటేష్, ఊకే మల్లయ్య, నాగబాబు, దండి రమేష్, జూపల్లి ప్రమోద్, సెట్టిపల్లి రఘు రం, బాణాల శ్రీను, నారాయణ, వెంకన్న బాబు, జ్యోషాఫ్, అప్పల రాజు, దాసు, తగరం హరి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.





# క్రీడల్లో మరింత సత్తా చాటాలి

- వనమా రాఘవేంద్రరావు
- జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్తా
- మొగిలి ఆధ్వర్యంలో పతకాలు సాధించిన టైక్వాండో విద్యార్థులు
- విజేతలను అభినందించిన వనమా రాఘవేంద్రరావు



**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 22 నవంబర్ వరంగల్లో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తైక్వాండో అసోసియేషన్ నుంచి టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఈ మొగిలి ఆధ్వర్యంలో టైక్వాండో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని పలు పతకాలు సాధించారు. బాలికల విభాగంలో 40 నుండి 45 వెయిట్ కేటగిరీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన శ్రీ శారద విద్యాలయం చదువుతున్న విద్యార్థిని ఈ సాయి పూజిత బంగారు పతకం కైవసం చేసుకున్నది. పాల్వంచకు చెందిన అనుబోస్ కాలేజీలో చదువుతున్న విద్యార్థిని ఈ.జ్యోతి మై వెండి పతకం కైవసం చేసుకున్నారు. బాలుర విభాగంలో 45 నుండి 50 వెయిట్ కేటగిరీలో కే కౌశల్ బంగారు పతకం సాధించాడు. ఇదే క్యాటగిరిలో డి.గౌతమ్ వెండి పతకం సాధించాడు. టైక్వాండో క్రీడాకారులను అభినందించిన వనమా రాఘవ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పథకాలు సాధించాలని, క్రీడాకారులకు నా వంతు సహాయ సహకారము అందిస్తానని టైక్వాండో క్రీడాకారులను జాతీయ స్థాయికి తయారు చేసిన మాస్టర్ మొగిలిన అభినందించాడు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు నేతాజీ వ్యాసాల చైర్మన్ కుసల కృష్ణారావు కరాటే అసోసియేషన్ సెక్రెటరీ కరాటే సదానందం జిల్లా సెక్రటరీలు క్రీడాకారులను అభినందించారు.



## ఆటో కార్మికుల భీమా ప్రీమియం

# రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి

- ఆటోలకు ఈ-చలాన్ల నుంచి మినహాయింపు ఇవ్వాలి
- ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య



**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

చాలీచాలని వేతనాలతో బ్రతుకు సాగిస్తున్న ఆటో కార్మికులకు సంబందించి భీమా ప్రీమియం సొమ్మును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించి ఆదుకోవాలని ఏఐటియుసి అనుబంద ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. రామవరం ఆటో అడ్డాలో ఏర్పాటు చేసిన యూనియన్ సభ్యుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. మూడు చక్రాల ఆటోకు కార్మికులు ఏడాదికి రూ.12వేలు చెల్లించాల్సి వస్తోందని, భీమా ఆర్థిక భారంతో కార్మికులు ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. రాష్ట్ర పరిధిలోని ఆటో టాక్సు రూ.500 ఇప్పటికే రద్దు చేసిందని, దీన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేవలం ఆటో టాక్సు రద్దు చేసి చేతులు తులుపుకుంటే సరిపోదని, ప్రజా రవాణాలో కీలక భూమిక పోషిస్తున్న కార్మికులకు భీమా ప్రీమయం కూడా చెల్లించి ఆదుకోవాల్సిన భాద్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఇటీవల కాలంలో కొత్తగూడెం జిల్లా కేంద్రంతోపాటు ఇతర ప్రాంతాల్లో పోలీసుల దాడులు అధికమవుతున్నాయని, ఈ-చెలాన్ల పేరుతో పోలీసులు కార్మికులను దోపిడి చేస్తూ ప్రభుత్వ ఖజానాను నింపుతున్నారని ఆరోపించారు. మానవీయ కోణంలో ప్రభుత్వం, పోలీసు శాఖ ఆలోచించి స్వయం ఉపాదిపై బ్రతుకు సాగిస్తున్న ఆటో కార్మికులకు ఈ చెలాన్ల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. జిల్లాలో ఆటో విడిభాగాల జీరో వ్యాపారాన్ని, ఫైనాన్స్ సంస్థల వేదింపుల నుంచి కార్మికులను కాపాడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బండి రమేష్, పెరబోయిన రాంబాబు, లింగయ్య, భద్రం, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.





## పాల్వంచలో ఘనంగా

# లక్ష దీపోత్సవం కార్యక్రమం

**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సితారాములు దంపతులు**

**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం,కార్తీక మా సం సందర్భంగా పాత పాల్వంచ చింతల చెర్వు వద్ద ఉన్న శ్రీ ఆత్మ లింగేశ్వరాలయంలో లక్ష దీపోత్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పీఠం వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానంద స్వామి ప్రవచనాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ సద్గురు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ వీరభద్రం గురువు, ఆలయ ధర్మకర్త మచ్చా.శ్రీనివాసరావు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇంత గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. స్థానిక భక్తులు ఉత్సవాల్లో పాల్గొని దీపాలు వెలిగించిన భక్తులు స్వామివారి కృపకు పాత్రులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, శ్రీ సద్గురు ఫౌండేషన్ సభ్యులు,అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.





## ఉద్యోగుల సమస్యలపై హెచ్.ఓ.డితో చర్చించిన ఎండి రజాక్

**శామ్, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.హెచ్.పి, నందు టిబిజికేయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ పాల్గొని, ఉద్యోగుల సమస్యలపై హెచ్.ఓ.డి వి.వెంకటేశ్వర్లుతో పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా పి.వి.కే బెల్ట్ సైడు పనిచేయుచున్న ఉద్యోగులకు "టాయిలెట్స్ "మరియు "డ్రింకింగ్ వాటర్", "డస్ట్ సపరేషన్ మిషన్", " లారీ మానిటరింగ్ రూమ్ నందు ఏ సి, ఏర్పాటు చేయాలని, అలాగే ఆర్.సి.హెచ్.పి, ఉద్యోగులంద రికీ చలికోట్లు(వామ్ కోట్స్) ఇవ్వవలసిందిగా, మోటార్ వెహికల్ డ్రైవర్లకు రెస్ట్ హాల్ ఏర్పాటు చేయవల సిందిగా, అలాగే ఆర్ సి హెచ్ పి ఉద్యోగులకు ఆదివారం డ్యూటీ ప్లే డేలు, పెంచవలసిందిగా కోరడమైనది. ఆర్ సి హెచ్ పి, డి.జి.యం,వారు సానుకూలంగా స్పందించి, ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎస్కే గౌస్, జి.ఎం కమిటీ మెంబర్ ఎం. కేశవరెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి నిమ్మల రాజేశ్వర్రావు, టి.నరసయ్య, గుర్రం రాజేశ్వరరావు, మహేష్, మల్లయ్య, ఆముదాల అనిల్, శ్రీనివాస్,సకినాల సమ్మయ్య ,ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు